క్లుప్తంగా

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

కమలాపురం : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాల్లో ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జతల జిరాక్స్ కాపీలు తీసుకుని అక్టోబర్ 3వ తేదీన జరిగే స్పాట్ అడ్మిషన్‌కు హాజరు కావాలని ఆయన కోరారు. కళాశాల విద్యార్థులందరికి హాస్టల్ వసతి కల్పించామన్నారు. పూర్తి వివరాలకు కళాశాల కార్యాలయంలో గాని 90102 22199 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

భక్తి శ్రద్ధలతో పౌర్ణమి వేడుకలు

వీరపునాయునిపల్లె : పాలగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన అవధూత కాశిరెడ్డి నాయన, షిర్డీ సాయిబాబా ఆలయాల్లో శుక్రవారం పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలు జరిపించారు. భజన కార్యక్రమం ఆకట్టుకుంది. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై సమావేశం

వేంపల్లె : పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల విషయమై సమస్యలు ఉంటే వెంటనే తమదృష్టికి తేవాలన్నారు. అర్హతగల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ శివలక్ష్మి, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

అనుసంధాన భాష హిందీ

కడప కల్చరల్ : దేశ ప్రజల మధ్య హిందీ అనుసంధాన భాష అని, భిన్న ప్రాంతాల మధ్య, భిన్న సంస్కృతుల మధ్య వారధిగా నిలుస్తోందని ఎల్ఐసీ మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందరావు అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం హిందీ పక్షోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాబోయే కాలంలో హిందీ భాషకు ఆదరణ మరింత పెరుగుతుందని అన్నారు. పక్షోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు నిర్వహించిన ధారణ శక్తి, అనువాదం, హిందీ గీతాలాపన పోటీలలో విజేతలు శ్రీవాణి, షరీఫ్, లీలా లక్ష్మి, సుబ్రహ్మణ్యం, పద్మజాకుమారి, ఎంసీ సుబ్బారాయుడు, రత్నకుమారి, నీలిమా సిరిల్‌లకు బహుమతులు అందజేశారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లాలోని మండలాలకు పార్టీ అధ్యక్షులను నియమిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

అధ్యక్షుడిపేరు	మండలం
షేక్ సుబాన్‌బాషా	కడప(క్లస్టర్-1)
వి. లక్ష్మయ్య	కడప (క్లస్టర్-2)
తోటక్రిష్ణాంజనేయులు	కడప (క్లస్టర్-3)
మాసీమ బాబు	కడప (క్లస్టర్-4),
డి. మురళీ మోహన్‌రెడ్డి	ఖాజీపేట
చాపాటి రాజశేఖర్‌రెడ్డి	చాపాడు
జి.నరసింహారెడ్డి	మైదుకూరు రూరల్
సి. మహబూబ్ బాషా	దువ్వూరు
కేవీ లింగన్న	మైదుకూరు మున్సిపాలిటీ
మేకల రత్నకుమార్	బి. మఠం
కె.సుబ్రమణ్యం బాబు	ప్రొద్దుటూరు (క్లస్టర్-1, 2)
మార్తల ఓబుల్‌రెడ్డి	ప్రొద్దుటూరు
రాజ రామ్‌రెడ్డి	రాజుపాలెం
ఎం. చంద్రారెడ్డి	పెండ్లిమర్రి
జీఎస్ భాస్కర్‌రెడ్డి	చెన్నూరు
ఏ. రఘునాథరెడ్డి	వీఎన్ పల్లి
ఎస్. రామక్రిష్ణారెడ్డి	కమలాపురం
బి. నిత్యానందరెడ్డి	కమలాపురం క్లస్టర్-1
సీఎస్ గంగాధర్‌రెడ్డి	కమలాపురం నగర పంచాయతీ
జి. ప్రభాకర్‌రెడ్డి	సీకే దిన్నె
ఎ.వీరారెడ్డి	వల్లూరు
సగిలి సుదర్శన్	కలసపాడు
ఎస్. విశ్వనాథరెడ్డి	కాశినాయన
సీఎం బాషా	పోరుమామిళ్ల
ఎస్. రామక్రిష్ణారెడ్డి	బి. కోడూరు
పి. మల్లేశ్వర్‌రెడ్డి	బద్వేల్
సుందర్ రామారెడ్డి	బద్వేల్ మున్సిపాలిటీ
మల్లికార్జునరెడ్డి	గోపవరం
ఎం. ప్రభాకర్‌రెడ్డి	అట్లూరు
కేవీ మహేశ్వర్‌రెడ్డి	మైలవరం
శ్రీనివాసరెడ్డి	ఎర్రగుంట్ల
మూలే హర్షవర్ధన్‌రెడ్డి	ఎర్రగుంట్ల నగర పంచాయతీ
వి. విజయ్‌భాస్కర్‌రెడ్డి	జమ్మలమడుగు
పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి	జమ్మలమడుగునగరపంచాయతీ
ఎస్. శ్రీధర్‌రెడ్డి	ముద్దనూరు
జగదీశ్వర్‌రెడ్డి	కొండాపురం
సి. క్రిష్ణారెడ్డి	పెద్దముడియం
డి. గంగాధర్‌రెడ్డి	పులివెందుల క్లస్టర్-1
హఫీజ్‌ఖాన్	పులివెందుల క్లస్టర్-2
ఏ. భాస్కర్‌రెడ్డి	పులివెందుల రూరల్
బి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి	చక్రాయపేట
కె. చంద్ర ఓబుల్‌రెడ్డి	వేంపల్లి
ఎస్. సాంబశివారెడ్డి	వేముల
బి. రవీంద్రారెడ్డి	తొండూరు
డి. శ్రీకాంత్‌రెడ్డి	సింహాద్రిపురం
పి. వెంకటసుబ్బారెడ్డి	లింగాల

చిత్తశుద్ధితో మండల అభివృద్ధికి పాటు పడాలి

ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

కమలాపురం : అధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి కోరారు. కమలాపురంలోని ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో ఎంపీపీ గండి భారతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు శాఖలపై జరిగిన సమీక్ష అనంతరం ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలోని పాలనకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి సారధ్యంలోని ఈ నాలుగున్నరేళ్ల పాలనకు వున్న తేడా ప్రజలకు, అధికారులందరికీ తెలుసునన్నారు. ప్రస్తుతం కులాలు, మతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేసిన సీఎం ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం వుందన్నారు. జగనన్న ఆరోగ్య సుర క్ష కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలందరూ ఉపయోగించుకునేలా అవగాహన కలిగించి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు.

హైస్కూల్ స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టండి

యర్రగుడిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్థలంతో బాటు రైతులకు చెందిన భూమిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆన్‌లైన్ చేయించుకుని అమ్ముకుంటున్నాడని దీంతో హైస్కూల్‌కు దారి లేకుండా పోతుందని దీనిపై తహసీల్దార్‌కు విన్నవించినా ఫలితంలేదని అదే గ్రామానికి చెందిన మారుతీరెడ్డి, శివారెడ్డిలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌డీవోతో ఫోన్‌లో మాట్లాడారు. హై స్కూల్ స్థలాన్ని మీరు స్వ యంగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చేయాలన్నారు. ఆదర్శ గ్రామం కింద చదిపిరాళ్ల పంచాయతీకి ట్రాక్టర్, మోటార్లు మంజూరయ్యాయని వాటిని స్వాహా చేశారని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే జడ్పీ సీఈవోతో ఫోన్‌లో మాట్లాడారు. వాటిని వెంటనే రికవరీ చేసి వారిపై కేసు లు నమోదు చేయాలని ఆదేశించారు. జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ ఎనే్సీ పు ల్లారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వల్లూరు : వివిధ మండలాలకు చెందిన ముగ్గురికి ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి కడప నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ రూ 3,77,000 విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్య శాలల్లో చికిత్స పొందడానికి అవకాశం కల్పిస్తూ వ్యాధుల సంఖ్యను గణనీయంగా పెంచారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యంగా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి జీవం పోశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు పొందిన వారికి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకునే కాలానికి ఆరోగ్య ఆసరా ద్వారా నగదు అందిస్తూ ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. వైఎస్ఆర్‌సీపీ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

మెప్మా ఆర్పీల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి


ఎమ్మెల్యేసుధీర్‌రెడ్డికి సమస్యలను తెలుపుతున్న మెప్మా ఆర్పీలు

ఎర్రగుంట్ల : పట్టణంలోని మెప్మా ఆర్పీలు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం కలిసి వారి సమస్యలను విన్నవించారు. ఆయన ఆర్పీలు అడిగిన సమస్యపై స్పందించి వాటిపరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను దృష్టిలో పెట్టుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో మహిళలకే పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రంలో శనివారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ప్రభుత్వ స్పెషలిస్ట్ వైద్యులు హాజరవుతారని ఈ క్యాంపులో ప్రజలు పాల్గొన్నాలని ఆయన కోరారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు


జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : జగనన్న ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతోందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక బయమ్మతోట సచివాలయ పరిధిలోని కచేరిరోడ్డు, జెండామాను వీధి, ముత్యాలవారి వీధి, శ్రీనివాస థియేటర్ వెనుక వైపు ప్రాంతాల్లో నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తోందని ఇంకా ఏవైన సమస్యలు ఉంటే చెప్పాలని ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరారు. ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు, ఫించన్లు రాని వృద్ధులను గుర్తించి వారందరికి ఫించన్లు మంజూరు చేయిస్తామన్నారు. ఎక్కడేకాని ఈ పథకం అందలేదనే మాట రాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న వస్తే అన్ని మంచిరోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు శైలజ, ఖాదర్‌బాషా, పార్నపల్లి కిశోర్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, అంకాలమ్మదేవస్థాన చైర్మన్ నాగేంద్రప్రసాద్, ఏఎస్ఐ చంద్రశేఖర్ స్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పుష్ప'గిరి ప్రదక్షిణ'


గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

వల్లూరు : పుష్పగిరి పుణ్య క్షేత్రంలో పౌర్ణమిని పురష్కరించుకుని శుక్రవారం గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలు గ్రామాల నుంచి ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో తరలి వచ్చిన భక్తులు పుష్పగిరి కొండకు కొబ్బరి కాయలు కొట్టి భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీచెన్న కేశవ, శ్రీ సంతాన మల్లేశ్వరస్వాములను దర్శించుకుని పూజలు చేశారు. పుష్పగిరి క్షేత్ర ధర్మ నిర్ణయ మండలి అధ్యక్షుడు దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్నదానం గొప్ప కార్యం


అన్నదానం సందర్భంగా ఫాతెహా చేస్తున్న దస్తగిరిస్వామి

కమలాపురం : అన్న దానం.. మహా గొప్ప కార్యం.. అని స్థానిక పెద్ద దర్గా పీఠాధిపతి సోదరులు దస్తగిరి స్వామి తెలిపారు. కుమ్మర వీధిలో వెలసిన మద్రస ఏ షహమీరియా తాళిముల్ ఖురాన్ వద్ద నౌజవాన్ కమిటీ సభ్యులు 16వ వార్డు కౌన్సిలర్ ఖాజాహుసేన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మిలాదున్నబి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ఫాతెహా చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దాతల సహకారంతో ఎన్నో ఏళ్లుగా ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ తాము 34 ఏళ్ల నుంచి తమ ఆధ్వర్యంలోనే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సహకారం అందిస్తున్న దాతలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫారుక్, అయుబ్, కెప్టెన్ బాబు, భక్తులు పాల్గొన్నారు.

సమతుల ఆహారంతో చక్కటి ఆరోగ్యం



మాట్లాడుతున్న జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి

వేంపల్లె : సమతుల ఆహారంతోనే చక్కటి ఆరోగ్యం ఉంటుందని జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీఓ సునీత ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవంలో ఆయన ఏపీఐఐసీ డైరెక్టర్ చంద్రోబులరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలతో కలిసి గర్భిణులకు పసుపు, కుంకుమ, అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. అనంతరం వారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆరోగ్య, ఆహారపరమైన అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార పదార్థాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మహిళల్లో ఉండే రక్తహీనతను నివారించేందుకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహార రేషన్‌ను కుటుంబ సభ్యులు కాకుండా గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తినాలని తెలిపారు. సీడీపీఓ సునీత మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు మహిళలకు వివాహం జరిపితే బాల్యవివాహ నిరోధక చట్టం ప్రకారం రెండేళ్ల జైలుశిక్ష, రూ.1లక్ష జరిమానా విధిస్తారన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో సీసీ రోడ్లకు భూమిపూజ

చింతలమడుగుపల్లి జగనన్న కాలనీలో సీసీరోడ్ల ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజను జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రతి సంక్షేమ పథకం అమలు చేశారన్నారు. జగనన్న కాలనీల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరుతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, పీఆర్‌సైట్ ఇంజనీర్ శ్రీనివాసులు, కోఆప్షన్ అస్సానయ్య, ఎంపీటీసీ పఠాన్ రహంతుల్లా, వార్డు సభ్యులు బాలరాజు, సునీల్, కాంట్రాక్టర్ శ్రీరామిరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టుదాం


పనులను పరిశీలిస్తున్న ఏపీఓ వెంకటసుబ్బమ్మ

సింహాద్రిపురం : ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చేయాలని ఏపీఓ వెంకటసుబ్బమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్ర సచివాలయం వద్ద జరుగుతున్న ఇంకుడు గుంత ఏర్పాటు పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. భవిష్యత్తులో నీటిఎద్దడి లేకుండా ఉండాలంటే ఇప్పుడు ఒడిసిపట్టే నీరే భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందన్నారు. కొండల్లో, గుట్టల్లో ఉపాధి పనుల కింద ఇంకుడు గుంతలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద వర్షం నీరు వెళ్లేందుకు ఒక చిన్న ఇంకుడు గుంత ఏర్పాటు చేయడంవల్ల భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్తు తరాలకు మనం నీరు అందించగలమన్నారు. ఈసీ ప్రసాద్‌రావు, ఎఫ్ఏ జియాబుల్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు

వేంపల్లె : వేంపల్లె శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించామని సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ తెలిపారు. శుక్రవారం సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో భాగంగా వేంపల్లెలో మూడు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఆచార్యదేవోభవ, జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రకృతియే ఉత్తమ గురువు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మానవత్వమును పెంపొందించు విద్యావశ్యకత అంశాలపై 26, 27, 29వ తేదీలలో మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. పట్టణంలోని 700 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చక్కటి జీవన శైలితో గుండెకు రక్షణ


గుండె ఆకారంలో నిలిచిన విద్యార్థులు

కమలాపురం : ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లతో పాటు చక్కటి జీవన శైలిని అలవరచు కోవడంతో గుండెను కాపాడుకోవచ్చని పెద్దచెప్పలి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఓబుల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ గుండె సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. సీవీ రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షుడు శ్రీనువాసులురెడ్డి గుండె సంబంధించి తాను రూపొందించిన వివిధ ఛాయా చిత్రములను విద్యార్థులకు ప్రదర్శించి, వాటిని వివరిస్తూ చికిత్స కంటే నివారణ ముఖ్యమన్నారు. చిన్నతనం నుంచే సరైన ఆహారం, నిద్ర, యోగ, ప్రశాంతత, ధ్యానం అలవరచుకొని సరైన జీవన శైలి ద్వారా నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం


పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

వేంపల్లె : స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో పరిసరాలను పరిశుభ్రం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన కల్పించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మల్లేశ్వరమ్మ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు అంకిత భావంతో పనిచేయాలి

పెండ్లిమర్రి : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు అంకితభావంతో పని చేయాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మికర్ తెలిపారు. మండలంలోని ఎగువపల్లె ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కౌట్ మాస్టర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్స్‌యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులను సామాజిక నిర్మాతలుగా తీర్చిదిద్దుతుందన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలల్లో ఉత్సాహంగా పాల్గొని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగల మహాసంగ్రామానికి తరలిరండి

ముద్దనూరు : ఎస్సీ వర్గీకరణ కోసం శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆ ధ్వర్యంలో చేపడుతున్న మాదిగల కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని జయప్రదం చేయా లని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చింది. శనివారం నంద్యాల జిల్లా బనగానపల్లె గ్రామంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ హాజరవుతారని నాయకులంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్లయ్య మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

జమ్మలమడుగు : మున్సిపాలిటీ పరిధిలో బాల్య వివాహాలను అరికట్టేవిధంగా సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారికి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆడపిల్లలకు తక్కువ వయసులోనే వివాహం చేయడం వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, మెప్మా అధికారి గంగులయ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నవాజ్ కట్ట సమీపంలో బాల్యవివాహాలపై ఉపాధ్యాయులకు, ఆశ వర్కర్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ముల్లాజానీ, నూర్జహాన్‌లు పాల్గొన్నారు.

పెద్దముడియం : మండలంలోని గుండ్లకుంట జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సైరాబాను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన తరువాత మాత్రమే అమ్మాయిలకు వివాహం చేయాలన్నారు. 18 సంవత్సరాలకు ముందే వివాహం చేస్తే ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నించే తల్లితండ్రులు చట్టపరంగా శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. పెద్దపసుపుల గ్రామంలో సచివాలయ మహిళా పోలీసులు సుకన్య, మాధవి గ్రామస్తులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.

సింహాద్రిపురం : బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి తెలిపారు. స్థానిక కేజీబీవీ స్కూలులో శుక్రవారం నిర్వహించిన బాల్యవివాహాలపై అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్యదశలోనే వివాహాలు జరిపితే వచ్చే కష్టనష్టాల గురించి ఆమె విద్యార్థినులకు తెలియజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ గురుదేవి, సచివాలయ మహిళా పోలీస్ భరణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిజాయతీపరులైతే రుజువు చేసుకోండి

ఎర్రగుంట్ల : స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్పు విషయాల్లో చంద్రబాబు దోపిడికి పాల్పడ్డారని అందులో నారా లోకేష్ పాత్ర కూడా ఉందని కోర్టులలో రుజువైందని మీ నాయకులు నిజాయతీపరులైతే న్యాయస్థానాలలో రుజువు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ స్కాంలో చంద్రబాబు అవినీతికి పాల్పడటంతో జైలుకెళ్లాడని అన్నారు. ఆర్థిక నేరాన్ని న్యాయస్థానాలు ధృవీకరించినా టీడీపీ నేతలు మాత్రం కల్లుతాగిన వారి మాదిరిగా వ్యవహరిస్తున్నారన్నారు. పైగా కక్షసాధింపు అని, అక్రమ కేసులు పెట్టారని నీచంగా మాట్లాడే స్థితికి దిగజారారన్నారు. అక్రమ కేసులలో అడ్డంగా దొరికిపోయినా చంద్రబాబు... నీతిపరుడు అని టీడీపీ నాయకులు మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్‌ఆలీ, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి


మురికినీటిలో అబేట్ పిచికారీ చేయిస్తున్న మలేరియా సబ్‌యూనిట్ అధికారి సుబ్బారాయుడు

వేంపల్లె : ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సుబ్బారాయుడు తెలిపారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్లపల్లి కేంద్ర పరిధిలో ఉన్న వేంపల్లె 1 దళితవాడలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వ ఉన్న నీటితొట్లలలో అబేట్ పిచికారి చేసి మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. జ్వరం వచ్చినట్లైతే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయని దోమతెరలు వాడాలన్నారు. ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన


మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేంద్రనాథ్

లింగాల : మండలంలోని పెద్దకుడాల సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సచివాలయ పరిధిలోని అధికారులకు, వలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మినారాయణలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి నాణ్యమైన వైద్యం అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అధికారులు, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. శనివారం పెద్దకుడాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఇంటింటా సర్వే నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, సీహెచ్ఓ శివరాం, అన్ని గ్రామాల వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష్య కార్యక్రమం

పెద్దముడియం : మండల పరిధిలోని 12 సచివాలయాల్లో ఈనెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 25 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష్య కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. సెప్టెంబర్ 30న జె.కొత్తపల్లె, అక్టోబర్ 3న ఎస్.కొట్టాలపల్లె, 5న భీమగుండం, 7న పెద్దపసుపుల-2, 10న సుద్దపల్లె, 12న పెద్దపసుపుల-1, 13న జంగాలపల్లె, 17న చిన్నపసుపుల, 19న గుండ్లకుంట, 21న కొండసుంకేసుల, 25న పాలూరు, పెద్దముడియం సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు పాల్గొంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేటితో ముగియనున్న పంటనమోదు

ముద్దనూరు : ఖరీఫ్ సీజనులో సాగుచేసిన పంట నమోదు కార్యక్రమం ఈనెల 30వ తేదీన ముగియనున్నట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. పంట నమోదు చేయించుకోని రైతులంతా నేడు పంట నమోదు చేయించుకోవాలని ఏవో తెలిపారు.

శ్రీ అంకాలమ్మ దేవాలయం
కుప్పం (గ్రా), చక్రాయపేట (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT No. P1/COE/523/2023-60, Dt: 04-07-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in/ వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు :ధర్మకర్త